# భవిత


డా॥ ఈడుపుగంటి పద్మజారాణి

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఎ (తెలుగు), ఎం.ఎ (సంస్కృతం) ఎం.ఎ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com




నాది ఏ రాశి, నక్షత్రం తెలపండి. నేను పుట్టినతేది తెలియదు.

- రామకృష్ణ వర్మ, పెడన

మీరు చిత్త 3వ పాదం, తులారాశి ఫలితాలు చూడవచ్చు.

★★★

యాత్రలు చేయాలనుకుంటున్నాను. ఏ వారం, శకునాలు చూడాలి?

- విష్ణుమూర్తి, అమరావతి

బుధ, గురు, శుక్రవారాలు... అశ్వని, మృగశిర, పునర్వసు, పుష్య, హస్త, అనూరాధ, ధనిష్ట, శతభిషం, రేవతి, రోహిణి, ఉత్తరత్రయం, మూల నక్షత్రాలు... మేష, వృషభ, కర్కాటక, తుల, మకర, మీన లగ్నాలు... పంచమ శుద్ధి మొదలగునవి మంచి శకునాలు.

★★★

చాలా చోట్ల ఉత్తర త్రయం అని అంటుంటారు కదా... అసలు ఉత్తర త్రయం అంటే ఏమిటి?

- చక్రధర్, నెల్లూరు

ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర ఈ మూడు నక్షత్రాలను కలిపి ఉత్తర త్రయం అంటారు.

★★★

నా పుట్టిన తేది 21-09-1969. నేను ధరించాల్సిన రత్నం తెలపండి?

- రాంబాబు, మిర్యాలగూడ

మీరు డైమండ్ (11 సెంట్లు) ని ఎడమచేతి మధ్యవేలికి ధరించాలి.

★★★

నా పుట్టిన తేది 24/25-06-1974 సమయం 2 గం॥ నాకు భవిష్యత్తులో ఉద్యోగం లభిస్తుందా? లేదా? తెలుపగలరు.

- కె.మునిశ్యామ్‌సుందర్, రేణిగుంట

మీకు 2012 వరకు ఏలినాటి శని వుంది. గత ఆరు సంవత్సరాలుగా వృత్తికోసం ఇబ్బందులు పడుతున్నారు. ఏలినాటి శని వెళ్ళిన తరువాత అన్ని విధాలుగా మంచి రోజులు వస్తాయి. మీరు పడమర ద్వారాన్ని వదిలేసి, కుడిచేతి ఉంగరం వేలికి 'కెంపు' ధరించండి.

★★★

నా పుట్టినతేది 20-10-1969, సమయం 8.10 ని॥ దయచేసి నాకు సరిపడే రత్నాన్ని, వ్యాపారాన్ని సూచించండి.

- ఎమ్.రాజేంద్రప్రసాద్, గుడివాడ

మీరు నీలం, పచ్చ కలిపి కుడిచేతి మధ్యవేలికి ధరించాలి. మీకు 2012 మే నెల వరకు గ్రహస్థితి అనుకూలత తక్కువ. అప్పటి దాకా వ్యాపారం కూడా అంతగా కలిసి రాదు. మార్కెటింగ్ రంగం మంచిది. 2012 మే తరువాత ఏదైనా వ్యాపారం చేసుకోవచ్చు.

★★★

పుట్టినతేది 12-03-1970. నేను లిబియాలో పనిచేస్తున్నాను. ఆరు సంవత్సరాలుగా గల్ఫ్‌లో ఉంటున్నాను. ఇంకా ఎంతకాలం ఇలా వేరే చోట్ల పనిచేయాలి? నేను సొంత ఇల్లు ఎప్పుడు కొనుక్కుంటాను? ఎక్కడ స్థిరపడే అవకాశం ఉన్నది?

## ఉత్తరత్రయం అంటే ఏమిటి?

- గండబోయిన రవి, హసన్‌పర్తి

మీకు గురు దశ నడుస్తోంది. గురుడులో శని 2015 వరకు ఉంటాడు. తరువాత మంచి రోజులు వస్తాయి. స్థానచలనం ఉంది. సొంత ఇంటికి కొంచెం సమయం పడుతుంది. హైదరబాద్‌లోనే స్థిరపడతారు.

★★★

ప్రేమించిన అమ్మాయితో పెళ్ళి అవుతుందా? నా పుట్టినతేది 15-07-1984, సమయం 6.55 ని॥.

- బి.మహేందర్, చెన్నూరు

ప్రేమించిన అమ్మాయినే పెళ్ళి చేసుకునే అవకాశాలు చాలా బలంగా ఉన్నాయి. ఆ అమ్మాయి జాతకం కూడా చూపిస్తే మంచిది. డైమండ్ (11 సెంట్లు) ఎడమచేతి మధ్యవేలికి ధరించి, దక్షిణ ముఖంలో వుండకుండా వుండండి.

★★★

పుట్టినతేది 07-07-1983, సమయం ఉదయం 4.6 ని॥. నేను ప్రైవేట్, గవర్నమెంట్ ఉద్యోగాల్లో ఏ ఉద్యోగం చేస్తాను?

- లీలాకృష్ణ, చీరాల

2010 నుంచి గవర్నమెంట్ ఉద్యోగం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పడమర ద్వారం వదిలేసి, నీలం ధరించండి.

★★★

వ్యక్తి పుట్టిన వెంటనే జాతకచక్రం వేయించటం అవసరమంటారా?

- శ్రీపతిరావు, డోర్నకల్

ఏదైనా నమ్మకం మీద ఆధారపడి ఉంటుంది. సహజంగా వ్యక్తి పుట్టిన వెంటనే జాతకచక్రం వేయించటం వల్ల అతని నక్షత్రం, గ్రహస్థితి మొదలైన వివరాలు తెలుస్తాయి. ఏ పేరు పెట్టాలి? బాలారిష్టాలు ఉన్నాయా? అతని భవిష్యత్తులో ఏ రకమైన రంగంలో స్థిరపడతాడు (ఇది 12 సంవత్సరాలు దాటిన తరువాత ప్రస్తావిస్తాం). అతని ఆరోగ్య స్థితి మొదలగు అంశాలు తెలుసుకోవచ్చు. ఏ విషయం అయినా నమ్మితే పూర్తిగా నమ్మాలి లేదా పూర్తిగా వదిలేయి. సగం సగం మంచిది కాదు.

★★★

నన్ను ఓ వింత అనుమానం చాలా రోజులుగా వేధిస్తోంది. మా బామ్మగారు వాస్తు, జ్యోతిష్యం నమ్మను అంటుంది. మళ్ళీ ఈశాన్యం మూల చీపురు, మాడ పెట్టొదని అంటుంది. ఆ మూలకి మంచం జరిపినా ఒప్పుకోదు. ఇది ఏమిటి?

- బాలకృష్ణ, యుద్దనపూడి

మా భాషలో వీరిని అవకాశవాదులు అంటారు. వారికి కావలసినంత వరకు నమ్ముతారు. కానీ పైకి ఒప్పుకోవటానికి మనసురాదు. మేం నమ్మం అంటూనే పాటిస్తూవుంటారు. బహుశా ఆవిడ గతంలో వాస్తు, జ్యోతిష్యం అవగాహన లేని సిద్ధాంతి దగ్గర చెప్పించుకొని ఉంటుంది. పూర్వాశ్రమంలో మోసపోయి ఉండవచ్చు. ఆ భీతితో మీ అందర్నీ నమ్మవద్దని చెబుతూ... తను మాత్రం బేసిక్స్ పాటిస్తుంది.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................

పుట్టిన తేదీ : ..............................

పుట్టిన సమయం : ......................

పుట్టిన వూరు (మండలం) : ............

ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత'

'సూర్య' ఆదివారం

సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫ్యాక్స్: 040 2360 0024

sunday@suryaa.com